తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, డిసెంబర్ 12, 2025 | సంపుటి-1 సంచిక-358 పేజీలు-08


The Largest Readers Local Digital Daily


## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో చేసిందేమీ లేదు
- ప్రజా సమస్యలను గాలికి..
- ఆరు గ్యారంటీలు అమలులో విఫలం
- బుద్ధి చెప్పాల్సిన సమయం ఇదే..
- ఏ గ్రామానికి వెళ్లినా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే కనబడుతుంది
- నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి

6





# తొలి దశలో పోటెత్తిన ఓటర్లు!





## మొదటి విడత పోలింగ్ ప్రశాంతం

- ఉమ్మడి జిల్లాలో 20 మండలాల్లో ఎన్నికలు
- ఉదయం 7 గంటల నుంచి మొదలైన ఓటింగ్
- మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- రాత్రి వరకు కొనసాగిన కౌంటింగ్
- సంగారెడ్డి జిల్లాలో 87.96 శాతం నమోదు
- మెదక్ జిల్లాలో 85.93 శాతం పోలింగ్
- పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- తొలిపోరులో హస్తం మద్దతుదారుల హవా
- గట్టిపోటీ ఇచ్చిన బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు

వివరాలు 3లో

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా తొలి విడత ఎన్నికలో ఓటర్లు పోటెత్తారు. సంగారెడ్డి జిల్లాలోని కంది, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, పటాన్‌చెరు, గుమ్మడిదల, హత్నూర మండలాల్లోని 129 సర్పంచ్, 1,133 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ మెల్లిమెల్లిగా ఊపందుకుంది. చలిని సైతం లెక్కజేయకుండా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో 87.96 శాతం నమోదు కాగా.. మొత్తంగా 1,95,323 మంది ఓటర్లకు గాను 1,71,804 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మెదక్ జిల్లాలోని తొలి విడతలో అల్లాదుర్గం, రేగోడు, టేక్మాల్, హవేలీ ఘణపూర్, పాపన్నపేట, పెద్దశంకరంపేట మండలాలకు జరిగిన ఎన్నికల్లో మొత్తంగా పోలింగ్ ముగిసే సమయానికి 85.93 శాతం నమోదైంది. మొత్తం 163148 ఓటర్లు ఉండగా 1,44,323 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల్లో భాగంగా సంగారెడ్డి, మెదక్ జిల్లాలో కాంగ్రెస్ మద్దతుదారులు హవా కొనసాగింది. బీఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ అధికార పార్టీ మద్దతుదారులకే ఓటర్లు పట్టంకట్టారు. (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)







## అభివృద్ధిని చూసి ఓటేయండి

- గెలిచిన వెంటనే నస్కల్ రహదారి పనులు పూర్తి చేశాం
- త్వరలోనే పల్లెలకు బస్సు సౌకర్యం కల్పిస్తాం
- మైనంపల్లి హనుమంతరావు



5

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి


- జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేకి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్

4



## గ్రామాల్లో ప్రచార హోరు

- పోటా పోటీ ప్రచారంలో అభ్యర్థులు బిజీబిజీ
- వాల్ పోస్టర్లు, ఎన్నికల గుర్తులతో ప్రచారం
- ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- గడపగడపకు ఉదయం సాయంత్రం ప్రదక్షణలు
- జిందాబాద్ నినాదాలతో మారు మ్రోగుతున్న పల్లెలు



4




# కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఆంక్షరెడ్డి ప్రచారం



## మౌనిక గెలుపు కోసం కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం

**మనోహరాబాద్, డిసెంబర్ 11. సిరి న్యూస్:** మండలంలోని కాళ్ళకల్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పురం మౌనిక రవీంద్ర కుమార్ ముదిరాజ్ కు మద్దతుగా గురువారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి కూతురు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆమె రాకతో అభ్యర్థి మౌనిక తో పాటు నాయకులు , కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు చప్పులతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ లేడీ పర్స్ గుర్తుకు ఓట్లు వేసి మౌనికను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆమె గెలిచిన వెంటనే తన తండ్రి నర్సారెడ్డి కృషితో సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించే బాధ్యత నాదని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలోని మహిళలకు ఆర్థిక అభివృద్ధి, సామాజిక గౌరవం పెంపొందించడానికి కార్యరూపం దాలుస్తామని ఆమె మహిళలకు హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఉదయం నుండి రాత్రి వరకు మౌనిక కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ మహిళలకు తిలకం పెడుతూ మౌనికను సర్పంచిగా గెలిపించాలని అభ్యర్థించారు.



# గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జోరు

చిలిపిచేడ్ డిసెంబర్11,(సిరి న్యూస్) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో చిలిపిచేడు మండలంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మరియు వారి ప్యానెల్ ( వార్డు సభ్యుల ) కు మీ యొక్క అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, చిలిపిచెడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జూల అనిల్ కుమార్, కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, చిలిపిచెడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామస్తులు భారీ ఎత్తున ఇంటింట ఈ ప్రచారంలో భాగంగా గ్రామస్తులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు యూత్ సభ్యులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# తొలి దశలో పోటెత్తిన ఓటర్లు!



- ఉమ్మడి జిల్లాలో 20 మండలాల్లో ఎన్నికలు
- ఉదయం 7 గంటల నుంచి మొదలైన ఓటింగ్
- మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- రాత్రి వరకు కొనసాగిన కౌంటింగ్
- సంగారెడ్డి జిల్లాలో 87.96 శాతం నమోదు
- మెదక్ జిల్లాలో 85.93 శాతం పోలింగ్
- పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- తొలిపోరులో హస్తం మద్దతుదారుల హవా
- గట్టిపోటీ ఇచ్చిన బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు

## మొదటి విడత పోలింగ్ ప్రశాంతం



(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్):

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా తొలి విడత ఎన్నికలో ఓటర్లు పోటెత్తారు. సంగారెడ్డి జిల్లాలోని కంది, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, పటాన్‌చెరు, గుమ్మడిదల, హత్నూర మండలాల్లోని 129 సర్పంచ్, 1,133 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ మెల్లిమెల్లిగా ఊపందుకుంది. చలిని సైతం లెక్కజేయకుండా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని ఈ మండలాల్లో 95,373 మంది పురుష ఓటర్లకు గాను 84,358 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే 99,918 మంది మహిళా ఓటర్లు ఉండగా 87,426 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 32 మంది ఇతరుల ఓట్లు ఉండగా 20 మంది వినియోగించుకున్నారు. మొత్తంగా 1,95,323 మంది ఓటర్లకు గాను 1,71,804 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటల వరకు 23.46 శాతం పోలింగ్ జరుగగా, ఉదయం 11 గంటలకు 57.16 శాతం, మధ్యాహ్నం 1 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 84.83 శాతం నమోదవగా క్యూలైన్లో ఉన్న వారికి అవకాశం ఇవ్వడంతో మొత్తంగా సంగారెడ్డి జిల్లాలో 87.96 శాతం పోలింగ్ నమోదైంది. కాగా హత్నూర మండలంలో 40,473 మంది ఓటర్లు ఉండగా 36,448 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 90.06 శాతం అత్యధికంగా నమోదైంది.

### మెదక్ జిల్లాలో 88.46 శాతం నమోదు...

మెదక్ జిల్లాలోని తొలి విడతలో భాగంగా అల్లాదుర్గం, రేగోడు, టేక్మాల్, హవేళీ ఘణపూర్, పాపన్నపేట, పెద్దశంకరంపేట మండలాలకు జరిగిన ఎన్నికల్లో మొత్తంగా పోలింగ్ ముగిసే సమయానికి 85.93 శాతం నమోదైంది. ఆరు మండలాలకు సంబంధించి 77,978 మంది పురుష ఓటర్లు, 85,168 మహిళా ఓటర్లు ఉండగా ఇతరులు ఇద్దరు ఉన్నారు. మొత్తం 163148 ఓటర్లు ఉండగా 1,44,323 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటల వరకు 33,471 ఓట్లు పోలవగా 20.52 శాతం నమోదైంది. ఉదయం 11 గంటల వరకు 92,117 ఓట్లు పోలవగా 56.46 శాతం నమోదైంది. అలాగే పోలింగ్ ముగిసే మధ్యాహ్నం 1 గంటల వరకు 1,40,200 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 85.93 శాతం నమోదైంది. అయితే క్యూలైన్‌లో ఉన్న వారు ఓటు హక్కు వినియోగించుకోగా 88.46 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాగా రేగోడు మండలంలో 18,747 మంది ఓటర్లకు గాను 17,085 మంది ఓటు హక్కు వినియోగించుకోగా అత్యధికంగా 91.13 శాతం నమోదైంది.

### తొలిపోరులో 'హస్తం'దే హవా...

గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల్లో భాగంగా సంగారెడ్డి, మెదక్ జిల్లాలో కాంగ్రెస్ మద్దతుదారులు హవా కొనసాగింది. బీఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ అధికార పార్టీ మద్దతుదారులకే ఓటర్లు పట్టంకట్టారు. సంగారెడ్డి జిల్లాలో కంది, సంగారెడ్డి, సదాశివపేట, కొండాపూర్, గుమ్మడిదల, పటాన్‌చెరు, హత్నూర మండలాల్లో తొలి విడత ఎన్నికలు జరిగాయి. అన్ని మండలాల్లో కాంగ్రెస్ మద్దతుదారులదే పైచేయిగా నిలిచింది. సదాశివపేట మండలంలో 30 గ్రామ పంచాయతీలకు గాను 15 కాంగ్రెస్, 7 బీఆర్ఎస్, ముగ్గురు స్వతంత్రులు గెలుపొందగా, మిగతా స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే ముందంజలో ఉన్నారు. కంది మండలంలో సైతం కాంగ్రెస్ మద్దతుదారులదే పైచేయిగా ఉంది. సంగారెడ్డి, హత్నూర మండలాల్లో నువ్వా నేనా అన్నట్లు పోరాడినా చివరికి కాంగ్రెస్ మద్దత ుదారులే పైచేయి కనబర్చారు. గుమ్మడిదల మండలంలో 8 గ్రామ పంచాయతీలకు గాను నాలుగు బీఆర్ఎస్, మూడు కాంగ్రెస్ మద్దతుదారులు గెలుపొందగా, ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. కొండాపూర్ మండలంలో 23 పంచాయతీలకు గాను కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 8 గెలుపొందగా, స్వతంత్రులు 8 మంది గెలుపొందారు.













- పోటా పోటీ ప్రచారంలో అభ్యర్థులు బిజీబిజీ
- వాల్ పోస్టర్లు ,ఎన్నికల గుర్తులతో ప్రచారం
- ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- గడపగడపకు ఉదయం సాయంత్రం ప్రదక్షణలు
- జిందాబాద్ నినాదాలతో మారు మ్రోగుతున్న పల్లెలు

# గ్రామాల్లో ప్రచార హోరు

**కౌడిపల్లి డిసెంబర్ 11( సిరి న్యూస్):** పల్లెల్లో స్థానిక పోరు ప్రచారంతో ఊపందుకుంది.. అభ్యర్థులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సాయంత్రం నుండి రాత్రి వరకు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ ప్రచారంలో నిమగ్నమయ్యారు. ప్రచారాలతో గ్రామాలన్నీ సందడిగా మారాయి గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాలలో అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు మండల పరిధి నాగసన్ పల్లి గ్రామంలో బిఆర్ ఎస్ అభ్యర్థి అల్మాయి పేట పద్మా ఎల్లం, భారీగా కార్యకర్తలతో గడపగడపకు ప్రచారం నిర్వహించారు, మహమ్మద్ నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి బురిగారి యాదయ్య, బీఆర్ఎస్ అభ్యర్థి రవి యాదవ్ ఇంటిటి ప్రచారం నిర్వహించారు. రైలాపూర్ గ్రామ కాంగ్రెస్ అభ్యర్థులు మాదాసు సువర్ణ పోచగౌడ్ , కుర్మా. స్వప్న శేకులు, ఇంటింటా ప్రచారం చేశారు. ముట్రాజ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సాలె పద్మా వెంకటేశం స్వతంత్ర అభ్యర్థి లంబాడి సరిత రాజు నాయక్ ఇం టింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి , అల్మాయిపేట లింగం , సున్నం సతీష్ , వెంకట్ రెడ్డి రఘు పటేల్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## రసాయన శాస్త్రంలో శశికళకు పీహెచ్‌డీ



**పటాన్ చెరు, డిసెంబర్ 11 (సిరి న్యూస్) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎల్.శశికళ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'క్యూబీడీ విధానాన్ని ఉపయోగించి ఫార్మాస్యూటికల్ డోసేజ్ ఫారమ్ ల కోసం హెచ్ పీఎల్ సీ-యూవీ పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంద వాసి కోటేశ్వరరావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శశికళ అధ్యయనం, ఔషధ భద్రత, సమర్థత, శక్తిని నిర్ధారించడం లో అధునాతన విశ్లేషణాత్మక సాంకేతికతల అభివృద్ధి చెందుతున్న పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తోందని తెలిపారు. ఔషధ విశ్లేషణలో ఖచ్చితత్వం, పునరుత్పత్తి సామర్థ్యాన్ని బట్టి క్రోమాటోగ్రాఫిక్ పద్ధతుల ప్రాముఖ్యతను ఆమె పరిశోధన నొక్కి చెబుతుందన్నారు. ఇది ఉత్పత్తి నాణ్యత, గుర్తింపు, భద్రత కోసం బలమైన పద్ధతి ధృవీకరణ ను రుజువు చేసే నియంత్రణ ప్రాధాన్యతల తో కూడా సర్దుబాటు చేస్తుందని తెలియజేశారు. ఈ అధ్యయనం వాంకోమైసిన్ హెచ్ సీఎల్, బిలాస్టిన్ (బీఎల్ఎస్), పేరెంటరల్ ఉత్పత్తులలో ఫాస్ఫేట్ బఫర్ ఏజెంట్లు, డెఫెరిప్రోన్ యొక్క పరీక్ష కోసం యూవీ స్పెక్ట్రోఫోటోమెట్రిక్, ఆర్ పీహెచ్ పీఎల్ సీ పద్ధతులతో సహా ఎంపిక చేసిన, ఖచ్చితమైన, విశ్లేషణాత్మక పద్ధతులను విజయవంతంగా అభివృద్ధి చేసి ధ్రువీకరించినట్టు వివరించారు. ప్రతి పద్ధతిని డిజైన్ ద్వారా విశ్లేషణాత్మక నాణ్యత (ఏ క్యూ బి డీ) సాధనాలను ఉపయోగించి ఆప్టిమైజ్ చేయడంతో పాటు స్థిరత్వం, దృఢత్వాన్ని నిర్ధారించడానికి ఒత్తిడి అధ్యయనాల ద్వారా ధృవీకరించినట్టు తెలిపారు. బీఎల్ఎస్ కోసం తక్కువ ఖర్చుతో, దీర్ఘకాలిక స్థిరత్వ పద్ధతి, గ్రీన్‌కెమిస్ట్రీసూత్రం ఫాస్ఫేట్ బఫర్ పద్ధతి, డెఫెరిప్రోన్ కోసం అత్యంత విశ్వసనీయ స్థిరత్వాని సూచించే పరీక్ష ముఖ్యాంశాలు గా పేర్కొన్నారు. డాక్టర్ శశికళ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

- **జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేకి వినతి పత్రం అందజేసిన కార్పోరేటర్**

**పటాన్ చెరు, డిసెంబర్ 11 (సిరి న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కాలనీలలో అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గురువారం నాడు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు డివిజన్ పరిధి లో నూతన కాలనీలు వెలసిన నేపథ్యంలో జన సంఖ్యను బట్టి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందు కొరకు అవసరం అయ్యే నిధులు మంజూరు చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్ కి కార్పొరేటర్ ఒక వినతి పత్రం కూడా అంద జేశారు. నూతనంగా వెలసిన కాలనీలలో 80000 వేల పైచిలుకు ప్రజలు నివసిస్తున్నారని వారి కొరకు 4 నూతన బహిరంగ వ్యాయామశాలలు నిర్మించాలని కోరారు. అలాగే డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిని రోడ్లన్నీ అస్తవ్యస్థంగా ఉన్నాయని, వాటి నిర్మాణ పనుల నిమిత్తం కోటి రూపాయల నిధులను మంజూరు చేయాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కోరారు ఈ మేరకు కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.







# అభివృద్ధిని చూసి ఓటేయండి



- గెలిచిన వెంటనే నస్కల్ రహదారి పనులు పూర్తి చేశాం
- త్వరలోనే పల్లెలకు బస్సు సౌకర్యం కల్పిస్తాం
- మైనంపల్లి హనుమంతరావు

**నిజాంపేట, డిసెంబరు 11(సిరి న్యూస్):** గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని నస్కల్, కాశీంపూర్, నార్లాపూర్ గ్రామలలో గురువారం నాడయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే నస్కల్ రహదారిని పూర్తి చేశామన్నారు. బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలంటూ మహిళలు గ్రామస్తులు ప్రశ్నించగా వెంటనే స్పందించి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు చరవాణి ద్వారా తెలుపగా త్వరలోనే రామయంపేట నుండి చల్మెడ, నందగోకుల్, నస్కల్, రాంపూర్ మీదుగా బీబీపేట వరకు ఆర్టీసీ బస్సులు పునరుద్ధరిస్తామని తెలిపారు. అదేవిధంగా సమస్యల పరిష్కారం, అభివృద్ధి సంక్షేమ



పథకాల అమలు..కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అమర్ సేనారెడ్డి, వెంకటేష్ గౌడ్, దేశెట్టి సిద్ధ రాములు, లక్ష్మా గౌడ్, లింగం గౌడ్ లు, కొమ్మట బాబు తదితరులు ఉన్నారు

# మద్యం తరలిస్తే చర్యలు తప్పవు

- మండల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి షఫీయోద్దీన్





**శివంపేట్ డిసెంబర్ 11 (సిరి న్యూస్) :** శివంపేట్ మండల పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎవరైనా డబ్బులు, మద్యం తరలిస్తే వారిపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మండల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి షఫీయోద్దీన్ అన్నారు. శివంపేట మండలంలోని పోతులబోగూడ, భీమ్లా తండా, కొంతానపల్లి, దంతాన్ పల్లి పలు గ్రామాల్లో వాహనాల తనిఖీ చేశారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు, ఎవరైనా మద్యం బిల్లు లేకుండా మద్యం తీసుకొని వెళ్తే అట్టి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. పలు గ్రామాల్లో ఓటు హక్కు ప్రాధాన్యత గురించి వివరించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**చేగుంట, డిసెంబర్ 11:సిరి న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన చేగుంట మండలం రెడ్డిపల్లి బైపాస్ వద్ద గురువారం సాయంత్రం జరిగింది. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అఖిల్(19), దుర్గాప్రసాద్ బైక్‌పై వెళ్తుండగా బైపాస్ వద్ద ప్రమాదం జరిగింది. అయితే వీరిని ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో అఖిల్ అక్కడికక్కడే మృతి చెందగా దుర్గాప్రసాద్ తీవ్రంగా గాయపడడంతో హైదరాబాద్ రష్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**మసాయిపెట్ /చేగుంట డిసెంబర్ 11 (సిరి న్యూస్) :** మాసాయిపేట గ్రామానికి చెందిన బొందిలి లక్ష్మణ్ గౌడ్ ( 55 )గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు, దవాఖాల్లో చూపించుకున్నప్పటికీ, ఆరోగ్యము మెరుగైతలేదని మనస్థాపము చెంది రాత్రి తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ విషయంలో మృతిని చిన్న కొడుకు దుర్గాప్రసాద్ గౌడ్ ఫిర్యాదు మేరకుచేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించరు.

# వ్యక్తి అదృశ్యం



**తూప్రాన్ డిసెంబర్ 11 (సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో ఈనెల ఒకటో తారీఖు నాడు భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఎవరికి చెప్పకుండా అదే రోజు రాత్రి ఇంట్లో నుండి వెళ్లిన వ్యక్తి పొటరి నాగేష్ తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లల్లో చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కడా కనిపించకపోవడంతో గురువారం రోజు తూప్రాన్ పిఎస్ లో నాగేష్ తండ్రి పాండరి కంప్లైంట్ చేయడం జరిగింది ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన పొటరి పాండరి కి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు గణేష్ చిన్నవాడైన నగేష్ కుటుంబ విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఇంటి నుండి వెళ్లిపోయాడని నగేష్ ఎక్కడున్నా ఇంటికి తిరిగి రావాలని అతని తండ్రి పాండరీ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు

# సర్పంచ్‌గా గెలిపించండి

- కాళ్లకల్ అభివృద్ధికి పాటుపడండి
- టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి తుమ్మల పుష్పలత వెంకటేశ్వరరావు యాదవ్



**మనోహరాబాద్, సిరి న్యూస్** తనను ఆదరించి గ్రామ సర్పంచిగా గెలిపించండి. కాలకల్ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తుమ్మల పుష్పలత వెంకటేశ్వర రావు యాదవ్ ఓటర్లను కోరారు.మండలంలోని కాళ్లకల్ గ్రామంలో ఆమె గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచిగా గెలిపిస్తే 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తామని ఆమె తెలిపారు. ప్రతి వ్యక్తికి వ్యక్తిగతంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ సహాయంతో అప్పటి మంత్రి హరీష్ రావు సహకారం, గజ్వేల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి కృషి వల్ల గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్న గ్రామానికి ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని గుర్తు చేశారు. పేద, నిరుపేద, సామాన్య ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు అందడం లేదని ఆమె ప్రజలకు వివరించారు.



## స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్
# అభ్యర్థులను గెలిపించాలి

- నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి





**వెల్దుర్తి, డిసెంబరు 11(సిరి న్యూస్):** ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ని వెల్దుర్తి మండల నాయకులతో కలసి బీఆర్ఎస్ బలపరిచిన వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పాంబండ శేఖర్, *ఉప్పు లింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి వంచ భూపాల్ రెడ్డి, *చేరిలా గ్రామ సర్పంచ్ అభ్యర్థి చల్లపద్మ మహేష్ యాదవ్,వార్డు సభ్యుల గెలుపు కోసం వారి తరఫున మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో ఏ గ్రామానికి వెళ్లినా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే కనబడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే బీఆర్ఎస్ అభ్యర్థుల విజయాలుగా మారనున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేండ్లు గడుస్తున్నా,ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయలేక పోయిందని విమర్శించారు. నేడు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజల ఓట్లను దండుకొని ఆ తర్వాత మొండి చేయి చూపిందని విమర్శించారు. అధికారం లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకుండా ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ సర్పంచ్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేసి బారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, పడిగే నర్సింలు, కృష్ణ గౌడ్, వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి, తోట నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.






# ప్రశాంతంగా స్థానిక ఎన్నికలు

**మెదక్ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 11(సిరి న్యూస్)**

**మెదక్ జిల్లాలో మొదటి దఫా లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 88.46 శాతం నమోదు అయిందన్నారు. జిల్లాలోని పాపన్నపేట, టేక్మాల్, హవేలి ఘనపూర్, పెద్ద శంకరంపేట, రేగోడు, అల్లాదుర్గ్ రూరల్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు.**

- **జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ 88.46 శాతం**
- **మొత్తం 1,63, 148 ఓట్లలో పోలైన ఓట్లు 1,44,32**
- **అత్యధికంగా అధికార పార్టీకి రాగా బిఆర్ఎస్ కు హవేలి ఘనపూర్ లో వచ్చాయి**
- **స్థానిక ఎన్నికల్లో డీలా పడ్డ బీజేపీ**

### మొదటి విడత గ్రామపంచాయతీ

సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం 7గంటలకు మందకోడి గా ప్రారంభమై మెల్లిమెల్లిగా పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. జిల్లాలో జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఆరు మండలాల్లో కలిపి మొత్తం 1,63,148 ఓట్లు ఉండగా, 1,44,323 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ ముగిసే సమయానికి 88.46 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం పరిశీలిస్తే అల్లాదుర్గ్ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 23,555 మంది ఉండగా,20,784 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.24 శాతం శాతం నమోదు అయింది.హవేలీ ఘన్పూర్ మండలంలో మొత్తం ఓటర్లు 29,646 మంది ఉండగా, 26,328 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.81 శాతం నమోదు అయింది.పాపన్నపేట మండలంలో మొత్తం ఓటర్లు 36,213 మంది ఉండగా, 32,176 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.85శాతం నమోదు అయింది.రేగోడు రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,747మంది ఉండగా, 17,085 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 91.13 శాతం నమోదు అయింది. శంకరంపేట (ఎ ) మండలంలో మొత్తం ఓటర్లు 28,254 మంది ఉండగా, 24,543 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.87 శాతం నమోదు అయిందిటేక్మాల్ మండలంలో మొత్తం ఓటర్లు 26,733 మంది ఉండగా, 23,407 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.56 శాతం నమోదు అయింది

## జిల్లాలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచినవే

మొదటి విడుత జరిగిన ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచినవే గెలుపొందాయి. ఆయా మండలాల్లో గెలిచినా స్థానాల్లో పాపన్నపేట మండలంలో అత్యధికంగా అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే హవేలి ఘనపూర్ మండలం లో ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల్లో కొందరు గెలుపొందారు. బీజేపీ బలపరిచిన అభ్యర్థులు మాత్రం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలకు పోటీ ఇవ్వలేకపోయింది. రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ ల మధ్యనే పోటీ ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బీజేపీ స్థానిక ఎన్నికల్లో గెలిచే పరిస్థితి కనిపించడం లేదు.












# ప్రశాంతంగా సర్పంచ్ ఎన్నికలు

**గుమ్మడిదల, డిసెంబర్ 11 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండలంలో గురువారం స్థానిక సంస్థ ఎన్నికలకు ఎన్నికలు జరిగాయి. మండలంలోని మంబాపూర్, నల్లవల్లి, కొత్తపల్లి,నాగిరెడ్డిగూడెం, రామ్ రెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, కానుకుంట, అనంతారం గ్రామాలలో ఉదయము నుండే ఎన్నికల కోలాహలం కనిపించింది. ఉదయం 7 గంటల వరకు ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిర్వహణ ప్రక్రియను సిద్ధం చేసుకుని ఉండడంతో ఓటు హక్కు వినియోగించుకోవడానికి గ్రామాలలో ప్రజలు బారులు తీశారు. చలి తీవ్రత ఉదయం తీవ్రంగా ఉన్నప్పటికీ చలిని లెక్క చేయకుండా వ్యవసాయ పనులకు పోయే రైతు కూలీలు ఉదయం నుండే తమ ఓటు హక్కును వినియోగించుకొని కూలి పనులకు వెళ్లిపోయారు అదేవిధంగా పరిశ్రమలలో పనిచేసే కార్మికులు సైతం ఉదయాన్నే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఉదయం 7 గంటల నుండి కేవలం ఒంటి గంట వరకు మాత్రమే ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఉన్నందున సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటర్లు సమయంలోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

- **ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ**
- **సర్పంచ్ కౌంటింగ్ లో పోటాపోటీ**
- **4 బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు**
- **3 కాంగ్రెస్ సర్పంచులు,**
- **ఒకరు స్వతంత్ర అభ్యర్థి విజయం**

ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ ఎన్నికల ప్రక్రియను గురువారం పరిశీలించారు. గుమ్మడిదల మండలంలోని కానుకుంట నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలలో ఎన్నికల జరుగుతున్న తీరును జిల్లా ఎస్పీ పరిశీలించారు. గ్రామంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ వెంబడి గుమ్మడిదల ఎస్సై లక్ష్మి కాంత్ రెడ్డి ఉన్నారు.

మండలంలో ప్రశాంతంగా కౌటింగ్ సరళి :

గుమ్మడిదల మండలంలోని గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఎన్నికల సరళి ప్రశాంతంగా సాగింది. అనంతరంలో 874 ఓట్ల గాను 789, కానుకుంటలో 2923 ఓట్లకు గాను 2553, కొత్తపల్లిలో 1092 ఓట్లకు గాను 995, మంబాపూర్ లో 746 ఓట్లకు గాను 641, నాగిరెడ్డి గూడెంలో 401 ఓట్లకు గాను 378, నల్లవల్లిలో 1688 ఓట్లకు గాను 1537, రామ్ రెడ్డి బావిలో 409 ఓట్లకు గాను 374, వీరారెడ్డి పల్లిలో 903 ఓట్లకు గాను 813 పోలయినాయి.

**గుమ్మడిదల మండలంలో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు వీరే :**

గుమ్మడిదల మండలంలో 8 గ్రామ పంచాయతీలకు గాను జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులుగా వీరారెడ్డిపల్లి సర్పంచ్ గా బుద్ధుల దుర్గ (బీఆర్ఎస్), నాగిరెడ్డిగూడెం సర్పంచ్ గా గడ్డం లావణ్య (బీఆర్ఎస్), మంబాపూర్ సర్పంచ్ గా కొత్తకొండ భాస్కర్ (కాంగ్రెస్), రామ్ రెడ్డి బావి సర్పంచ్ గా సామాల మహిపాల్ రెడ్డి (కాంగ్రెస్), కొత్తపల్లి సర్పంచ్ గా సూరారం మంజుల (బీఆర్ఎస్), కానుకుంట సర్పంచ్ గా ఇప్ప పెంటారెడ్డి (కాంగ్రెస్),అనంతారం సర్పంచ్ గా కొమ్ము శ్రీనివాస్ (బి.ఆర్.ఎస్ ), నల్లవల్లి సర్పంచ్ గా కొరివి రాణి స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ నలుగురు సర్పంచ్ అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులతో పాటు ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు.







Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.